DBN FILMS

డి.బి.యన్ ఫిలిమ్సు

# ప్రైవేటుమాస్టారు

దర్శకుడు

కె. విశ్వనాథ్ బి.యస్‌సి

రచన

ముళ్ళపూడి వెంకటరమణ

సంగీతం

కె. వి. మహదేవన్

శ్రీ ఫిలింస్ విడుదల



# నటీనటులు:

| | | | |
|---|---|---|---|
| రామ్మోహన్ | కృష్ణ | కాంచన | సుకన్య |
| రేలంగి | గుమ్మడి | విజయలలిత | సురభిబాలసరస్వతి |
| అల్లు రామలింగయ్య | | పుష్పకుమారి | మీనాకుమారి |
| బాలకృష్ణ | | ఉదయలక్ష్మి | కనకదుర్గ |
| కె. వి. చలం | | | |

అతిధి నటులు:

పద్మశ్రీ నాగయ్య, శోభన్‌బాబు, చలం,
రావి కొండలరావు, పేకేటి శివరాం.

అతిథులు:

అంజలీదేవి, సూర్యకాంతం, వాణిశ్రీ.
కాంతారావు, నాగభూషణం, పద్మనాభం.

ఇంకా

వడ్లమాని విశ్వనాథం, పి. జె. శర్మ, సీతారాం, వెంకన్నబాబు, సాంబశివరావు, డి. నారాయణ, మాధవస్వామి, బైరాగి.

ఈ చిత్రంలో పాటలు : H. M. V, కొలంబియా రికార్డులలో వినండి.

3

[redacted] 9-8-69

# ప్రైవేటు మాష్టారు

## (క థా సం గ్ర హం)

శ్రీధరరావుగారు కోటీశ్వరుడు. సామాన్య కుటుంబీకుడైన తండ్రి బాలసుందరరావుగారి కళ్ళెదుట స్వయంకృషితో సంపాదించాడు. అందువల్ల భయభక్తుల విషయంలో తండ్రీ కొడుకులూ తారుమారయ్యారు. బాలసుందరరావుగారు ఇంట్లో పసివాడిలా అల్లరికీ అవసరాన్ని బట్టి అబద్ధాలకు అలవాటు పడ్డాడు. మూడ్రోజుల కోసారి కళ్ళజోడు విరగ్గొట్టుకునేవాడు. నెలకి నాలుగు భగవద్గీతలూ భారతాలూ చింపేసి కొత్తవి కొనాలని మారాం చేసేవాడు. ఈ వంకతో కొడుకుదగ్గర డబ్బుతీసుకొని సినిమాలకీ డ్రామాలకీ చెక్కేసేవాడు.

పెద్ద మనుమరాలు సుందరి ఆయనకు తోడుదొంగ. భగవద్గీతల వల్ల డబ్బు గిట్టకపోతే మరో వంకను డబ్బు ఇప్పించేది. సుందరి చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకున్నందు వల్ల ఆయనే తల్లిగా సాకాడు. శ్రీధరరావుగారికి రెండో భార్యవల్ల మరో కూమార్తె – రాజి.

డిగ్రీ చదువులు పూర్తయితే తప్ప పెళ్ళి సంబంధాలు చూసే ఉద్దేశం పెట్టుకోలేదు శ్రీధరరావుగారు. అందువల్ల దైవం అన్యధా తలచాడు. ఆ ఘటనగల ఒక నిరుపేదచిన్నవాడు ఒకనాడా ఇంటికి ఉద్యోగార్థంవచ్చాడు. ఇన్‌కంటాక్సు గొడవలతో తికమక పడ్తున్న శ్రీధరరావుగారికి యదాలాపంగా కొత్త 'లా' పాయింటు చెప్పి ఆశ్చర్యపరచాడు. వినయం వందనం చూపి మెప్పుగడించాడు. ఆ యింట్లో ప్రైవేటుమాష్టరుగా నౌకరీ సంపాదించాడు. ఇంటిపన్లన్నీ చూసిపెట్టే మేనేజరుగా పలుకుబడి సంపాదించాడు. చివరికి నిజాయితీ, మంచిమనసు చూపించుకొని సుందరి ప్రేమను చూరగొన్నాడు. ఈ ధోరణిచూసి మందలించబోయిన తాతగారికి తన పుట్టుపూర్వాలు వెల్లడించి నిర్ఘాంతపరచాడు. కారణం :- అతను ఒకానొకనాడు శ్రీధరరావుకు ఏమీలేని రోజుల్లో అదుకుని, భార్యవంటిమీది నగలన్నీ ఒలిచిపెట్టిన జగన్నాధరావుగారి కుమారుడు. శ్రీధరరావుగారు శ్రీమంతుడు కావడా

నికి శంకుస్థాపన చేసిన మనిషి కుమారుడు. డబ్బు వచ్చాక శ్రీధరరావు ఆయన్ను దూరంచేశాడు. అప్పటికి ఆర్థికంగా చితికిపోయిన జగన్నాధరావు అభిమానంకొద్దీ స్వగ్రామం వెళ్ళి సేద్యం చేసుకుంటున్నాడు.

దూరమైన స్నేహితులు ఇన్నాళ్ళకి బిడ్డలవల్ల బంధువు లవుతున్నారన్న ఆనందంతో బాలసుందర్రావుగారు కుమారుడికి విషయం చెప్పారు. కాని ఆస్తినిబట్టి మనసుల కంతస్తులు కట్టే శ్రీధరరావుగారికి ధనవంతుడిలా కనిపించిన ఒక మోసగాడు కృష్ణ ఉత్తముడుగా తోచాడు. ప్రైవేటు మాస్టరుకు పిల్లనివ్వను పొమ్మన్నాడు. కృష్ణతో పెళ్ళి ఏర్పాట్లు చేశాడు. తాతయ్య సుందరికి అభయమిచ్చి, ముహూర్తం వేళకి ఇంట్లోంచి తప్పించి ఆ ముహూర్తానికే ప్రసాద్‌తో గుళ్లో పెళ్ళి జరిపించాడు. సుందరి పారిపోయిందన్న సంగతి తెలియగానే శ్రీధరరావుగారు కుప్పకూలిపోయాడు. కుటుంబ ప్రతిష్ఠను నిలబెట్టాలన్న సంకల్పంతో రాజి సాహసించి, పెళ్ళికొడుకు కృష్ణను పక్కకు పిల్చి, ఉన్న పరిస్థితి చెప్పింది. తనను చేసుకోమని అర్థించింది.

ఆస్తి కోసమే ఈ పెళ్ళికి పన్నాగంవేసిన కృష్ణ సంతోషంగా ఆమెకు తాళిగట్టాడు.

తాతగారు సుందరి ప్రసాదులను పెళ్ళి పందిట్లోకి తీసుకొచ్చాడు. తండ్రికి మొక్కించబోయాడు. అప్పుడే కోలుకున్న శ్రీధరరావు ఉగ్రుడైపోయాడు. 'నా ఆస్తిలో నాలుగక్షింతలు కూడా వెయ్యను" అంటూ వాళ్ళను వెళ్ళగొట్టాడు.

ప్రసాద్, సుందరి ఆవూళ్ళోనే వాళ్ళవంటవాడు రత్తయ్య ఇంట్లో ఒక చిన్నవాటా అద్దెకు తీసుకున్నారు. డబ్బులేదన్న బాధ లేకుండా ఉన్నంతలో సుఖంగా ఉంటున్నారు. ఇటు కృష్ణ ఇల్లరికం ఉండి ఇల్లంతా దోచి తన ప్రియురాలు జయకు నైవేద్యం పెడుతున్నాడు. పువ్వుల్లో పుట్టి పెరిగిన సుందరి చిన్న ఇంట్లో కష్టపడుతుంటే చూడలేక తాతగారు దొంగచాటుగా సాయపడబోయాడు. కాని ఫలించలేదు.

చివరికి తాతగారి పసి(డి) మనసుకు ఒకటే దారి తోచింది. సుందరి కన్నతల్లి తాలూకు నగలు ఏడు వారాల జవహారీ, రొఖం వగైరాలు ఇంట్లోనుంచి దొంగతనంచేసి లంకె బిందెల్లో అమర్చి సుందరి వుంటున్న ఇంటిపెరట్లో

పాతిపెట్టాడు. ఒక పాత తాటాకుమీద ఆ వైనంరాసి, అది వాళ్ళ కంటపడేట్టు చేశాడు. సుందరి నమ్మలేదు. కాని ప్రసాద్‌కు అనుమానం, ఆశకలిగాయి.

ఒక రాత్రివేళ సుందరి చూడకుండా పెరట్లో తవ్వి చూశాడు. నిజంగానే లంకె బిందెలు దొరికాయి. తన కోసం సంపదలు వదులుకుని వచ్చిన సుందరిని సుఖపెట్టే అవకాశం వచ్చిందన్న సంతోషంలో ఆ నిధి తీసుకున్నాడు. ఏదో ఉద్యోగం దొరికిందని చెప్పి సుందరిని తీసుకుని దూరంగా మరో బస్తీకివెళ్ళిపోయాడు. అక్కడ ఆ నిధి పెట్టుబడిగా వ్యాపారం ఆరంభించాడు. అహోరాత్రాలూ పనిచేసి లక్షలు గడించసాగాడు. సుందర్ని సుఖపెడ్తున్నానన్న ధ్యాసలో ఆమెకు తాను దూరమవుతున్నానన్న సంగతి గ్రహించలేదు. 'అపేక్షకోసం అనురాగంకోసం ఆస్తినివదలుకుని మీ నీడకు వస్తే మీరూ నన్ను డబ్బుతో సుఖపెట్టాలనే నానుంచి దూరంగా పరుగిడుతున్నారా?' అంటూ ఆమె బాధపడింది. ఈలోగా శ్రీధరరావుగారి ఆస్తినంతా కృష్ణ కొల్లగొట్టేశాడు. ఇంతలో లంకె బిందెల సంగతి వంటవాడిద్వారా తెలిసింది. అతను ప్రసాద్ మీదపడి ఈ సంగతి ప్రభుత్వానికి చెబితే అతని సర్వస్వం వాళ్ళ పరం అయిపోతుందని నేరస్తుడిగా జైలుశిక్ష పడుతుందని బెదిరించి డబ్బు గుంజుకోసాగాడు.

అప్పులు శృతిమించగానే శ్రీధరరావుగారి ఇల్లు కూడా వేలంవేసే స్థితి వచ్చింది. ఆయన ఆత్మహత్యకు సిద్ధపడ్డాడు. ఆఖరి నిముషంలో ప్రసాదు వచ్చి ఆపద నివారించాడు. కృష్ణ తనఖాలు పెట్టిన, అమ్మిన ఆస్తిపాస్తులన్నీ తనే కట్టుబాటు చేశానని చెప్తాడు.

ఇంతలో కృష్ణ పోలీసులతో వచ్చాడు. ప్రసాద్ ఇచ్చిన డబ్బంతా లంకెబిందెల తాలూకనీ, దొంగడబ్బనీ ఆరోపించి అతన్ని అరెస్టు చేయించాడు. ప్రసాద్ ఇంట్లో అతన్ని చెల్లెలు పెళ్ళాగి పోయింది.

చోటయిపోయింది. మిగతా కథ సినిమా చూసి తెలుసు కోండి- లేదా మీ ఇంట్లో ఎవర్నన్నా పంపించి తెలుసుకుని ఆఖర్ని మీరు వెళ్ళండి.

— శ్రీ ఫిలింప్

# పాటలు

రచన: ఆరుద్ర. పాడినది: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

పాడుకో.... పాడుకో
పాడుతూ.... చదువుకో
పాడుకో
ఆదిలో మన విద్యల యబద్ధమే
వేదాలు నాలుగూ సంగీతమే
పాఠాలు పాటగా వల్లించితే
వినోదం వికాసం విరాజిల్లులే "పాడుకో"

రాలైన కరిగించు గాంధర్వము
రమణీయము – అది కమనీయము
సంగీత మేదైన సాధించును
స్వరాల ప్రభావం అమోఘం సుమా ॥పాడుకో॥

రచన : కొసరాజు. పాడినది : పిఠాపురం నాగేశ్వరరావు,
పి. సుశీల

ఎక్కడికెల్లేవే పిల్లా ? ఎక్కడికెల్లేవే
చక్కని బావా పక్కన ఉంటే
తోడుతోడుగా రమ్మనకుండా ॥ఎక్కడి॥

తోడెందుకు బావా ? నాకూ జోడెందుకు బావా
కోటి ప్రభలతో వెలుగుతు వున్నా
కోటయసామి ప్రక్కనుండగా ॥తోడెందుకు॥

తోడెందుకు బావా : నాకూ జోడెందుకూ బావా
కోటిప్రభలతో వెలుగుతు వున్నా
కోటయసామి ప్రక్కనుండగా ॥తోడెందుకు॥

ప్రక్కదారిని పొయ్యావంటే చిక్కున పడతావే
పిల్లా : చిత్తై పోతావే

అప్పుడైన నువు నన్ను దలచుకొని ఆవురుమంటావే
పిల్లా బావురు మంటావే
నీ టక్కుటమారం మాటలకు నే తత్తర పోనయ్యో
బిత్తర పోనయ్యో బావా :
టక్కుటమారం మాటలకు నే తత్తర పోనయ్యో
బిత్తరపోనయ్యో
అల్లాటప్పా దాన్నిగాను నా అంతు తెలియవయ్యో
బావా ; గంతులెందుకయ్యో ॥ఎక్కడి॥

మరదలుపిల్లని ముద్దుముద్దుగా
సరసమాడినానే పిల్లా : వరస గలిపినానే
కాదు కూడదని కసిరావంటే
డల్లై పోతానే పిల్లా డల్లై పోతానే
డాబులు మానీ తగ్గావంటే ఒంటిగ పోలేనూ
జంటగ పోతానూ ....
అల్లరిమానీ అదుపులో ఉంటే నీ దాన్నవుతానూ
నీతో నేస్తం చేస్తానూ ॥ఎక్కడి॥

రచన : ఆచార్య ఆత్రేయ, పాడినది : ఘంటసాల, పి. సుశీల

అద్దంలో....
అద్దంలో కనిపించేది ఎవరికి వారు
ఇద్దరిలో కనబడేది ఒకరికి ఒకరు
ఒకరికి ఒకరు ॥అద్దంలో॥
నీళ్ళల్లో మెరిసేది లేత వెలుగు సూర్యుడు
కళ్ళల్లో మసలేది దోర వలపు చెలికాడు ॥అద్దంలో॥

నిన్న వరకు నా నీడ నీడలాగే ఉండేది
అదే నేడు పదే పదే కన్పిస్తూ ఉన్నది
ఊరించే ఊహలతో ఉరుకుతున్న పరువమిది
చిరు సిగ్గుల, నునుబుగ్గల హరివిల్లై విరిసినది ॥అద్దంలో॥

జగతి ఇంత పెద్దదనీ – సొగసు లెన్నో ఉన్నవనీ
నా హృదయమె చిన్నదనీ – నినుచూసే తెలిసినది
ఇవ్వనంతవరకు – ఈ హృదయమెంతో పెద్దది
ఇచ్చినప్పుడొక్కరికే తావుగల చిన్నది ॥అద్దంలో॥

రాగాల వేగంలో బ్రతుకే ఒక పయనంగా
జన్మ జన్మ లీలాగే సాగిపోవు మధురంగా
సాగిపోవు మధురంగా ॥అద్దంలో॥

రచన : డా. సి. నారాయణరెడ్డి. పాడినది : ఘంటసాల

తెరవకు,, తెరవకు,,
అందాల నీ కనులు అంతలోనె తెరవకు
తెరవకు ,, కనులు తెరవకు
నల్లని ఆ జడలో మల్లియ లేమనె;
నిన్నటి రాతిరి నిదురే లేదనె
ముసి ముసి నవ్వులో గుస గుస లేమనె ?
మొదటి రేయి అనుభవాలు చెదరి పోలేదనె ॥తెరవకు॥

ఏ నాటి బంధమో ఈ నాడు కలిసెను
ఆ మింటి జాబిలి ఈ ఇంటి వెలిసెనా
వలపుల కొలనులో కలువలు విరిసెను
మనసులోని మమత లన్ని మధువులై విలిచెను ॥తెరవకు॥



రచన : ఆచార్య ఆత్రేయ పాడినది : పి. సుశీల

చిరు చిరు జల్లుల చినుకుల్లారా
శ్రీవారెందుకు అలిగారో
ఏమిస్తే నవ్వుతారో
నవ్విస్తే ఏమిస్తారో ॥చిరు చిరు॥

మంచిమనసు మంచంవుంది – చలివుంది.
పట్టుపరుపు పరువం ఉంది – చెలి వుంది
కప్పుకోను కౌగిలుంది
కరిగిపోని రేయుంది
ఏమిస్తే నవ్వుతారో
నవ్విస్తే ఏమిస్తారో ॥చిరుచిరు॥

పైటకొంగు గొడుగులోకి రమ్మంది
ఒకరిలోన ఒకరిని ఒదిగి పొమ్మంది
వెచ్చవెచ్చని పడుచుదనము
చల్లబడితే ఏముంది ?
ఏమిస్తే నవ్వుతారో
నవ్విస్తే ఏమిస్తారో ॥చిరుచిరు॥

రచన : ఆచార్య ఆత్రేయ పాడినది ; ఎస్. జానకి

మనసుంటే చాలదులే మనిషికి
ఆశ తీరాలంటే అనుభవించాలంటే
తగిన వయసుండాలి – జతకు మనిషివుండాలి
కాస్త తెగువుండాలి – అసలు తెలిసుండాలి ॥మనసు॥

నవ్వు లున్న వెందుకో – పులకరింతలెందుకో
పువ్వులకు నవ్వులకు ఏమి పొందికో
తెలిసి కవ్వించాలి – కలలు రప్పించాలి
గుబులు మళ్ళించాలి – గుండె తెరిపించాలి ॥మనసు

కళ్ళ బరువు లెందుకో – ఒళ్ళు విరుపు లెందుకో
చల్లనైన వేళలో – వేడి ఊర్పు లెందుకో
తెలిసి బంధించాలి – వలపు లందించాలి
పగలు రేయవ్వాలి – జగతి మరిపించాలి ॥మనసు॥

రచన : ఆచార్య ఆత్రేయ, పాడినది : పి. సుశీల

మల్లెపూల మంచం ఉంది – మన సుంది
సిరులు ఉంది పరువం ఉంది – ఏముంది
కలలు పండే కనుల నిండా
కలత వానే కురిసింది
మనసులనే మార్చినదా ?
మమతలనే మరపించినదా ?
చిరు చిరు జల్లుల చినుకుల్లారా ?
చెలిమిని కలిమే దోచినదా ?
లేని నాడు ఒకరికి ఒకరై ఉన్నాము
ఉన్న నేడు ఎవరికి ఎవరో అయినాము
దగ్గరుండీ రోజు రోజు
దూర|మౌతూ వున్నాము
మనసులనే మార్చినదా;
మమతల నేమరపించినదా
చిరు చిరు జల్లుల చినుకుల్లారా
చెలిమిని కలిమే దోచినదా?

రచన : డా. సి. నారాయణరెడ్డి    పాడినది : ఎస్. జానకి, పి. బి. శ్రీనివాస్

ఎక్కడ ఉంటావో ....
నువ్వెక్కడ ఉంటావో – నేనక్కడ ఉంటాను
చక్కని నీ చెక్కిలిలో – చిక్కుకునే ఉంటాను
చిక్కుకునే ఉంటాను
నువ్వెక్కడ ఉంటావో నేనక్కడ ఉంటాను....
అలలాగా వస్తావు – కలలాగా పోతావు
మలివెచ్చని చూపులతో గిలిగింతలు పెడతావు
బుగ్గలు చిగురించేవేళ .... మొగ్గలు పూలయ్యే వేళ
సిగ్గులన్నీ దోచి దోచి పోయేవు
దోచి దోచి పోయేవు ||నువ్వెక్కడ||

ఉసిగొలిపే నా వయసే – కసిగా నిను చూసింది
మిస మిసలాడే మనసే – విసురుగ పెనవేసింది
నా అందం నిను బందిస్తే.... నీ కౌగిలి నను కవ్విస్తే
దొరవలపు వెల్లువలా దూకింది
వెల్లువలా దూకింది
నువ్వెక్కడ వుంటావో నేనక్కడ వుంటాను
చక్కని చెక్కిలిలో చిక్కుకునే ఉంటాను
నువ్వెక్కడ వుంటావో నేనక్కడ ఉంటాను

పాటల పుస్తకం వెల : 10 పైసలు

# తెర వెనుక

మాటలు : ముళ్ళపూడి వెంకటరమణ
పాటలు : ఆచార్య ఆత్రేయ, డా॥ సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజు.
సంగీతం : కె. వి. మహదేవన్
సహాయకుడు : పుహళేంది
కెమెరా : కె. ఎస్. రామకృష్ణరావు
కళ : తోట
నృత్యం : కె. ఎస్. రెడ్డి
సౌండ్ : డబ్ల్యు. నరసింహమూర్తి
సాంగ్; రీ రికార్డింగ్ : ఏ. ఆర్. స్వామినాథన్
ఎడిటింగ్ : బి. గోపాలరావు
స్టిల్సు : సత్యం
మేకప్ : భద్రయ్య, వీర్రాజు, సత్యం, మల్లిఖార్జునరావు.

దుస్తులు : కె. సూర్యారావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : ఎస్. పి. వెంకన్నబాబు
అసోసియేట్ డైరెక్టరు : పెండ్యాల నాగాంజనేయులు
ప్రొసెసింగ్ : ఎస్. రంగనాధన్, (విజయా లేబరేటరీ)
పాటలు పాడినది ; పి. సుశీల, ఘంటసాల, జానకి, పి. బి. శ్రీనివాస్, ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం.
స్టూడియో : విజయ, శారద, ప్రసాద్


నిర్మాతలు :

**బి. హెచ్. వి. చలపతిరావు, టి. ఆర్. శర్మ, టి. వి. ఎస్. శేషగిరిరావు, కె. ఎల్. వీర్రాజు**

దర్శకత్వం :

**కె. విశ్వనాథ్, బి. యస్సి.**

'స్వతంత్ర' విజయవాడ - 4


DBN FILMS
డి.బి.యన్ ఫిలిమ్సు-
ప్రైవేటుమాష్టారు
డైరెక్షన్. కె.విశ్వనాథ్ బి.ఎస్‌సి.
రచన ముళ్ళపూడి వెంకటరమణ. సంగీతం కె.వి.మహదేవన్